శ్రీ రాఘవేంద్ర

# తీగలాగే భార్య

(నవ్వుల జడ దెబ్బలు)



హాస్యబ్రహ్మ
డా॥ శంకరనారాయణ



## ఇందులో ......


| | | |
|---|---|---|
| 1. | తీగలాగే భార్య | 1 |
| 2. | మా'నవ్వు'లూ జిందాబాద్ | 9 |
| 3. | శిష్యా కొంప పీకరా!! | 15 |
| 4. | అచ్చు వేసి చూడు | 18 |
| 5. | ప్రపంచ భాషలందు తెలుగులెస్స | 26 |
| 6. | పిబరే హ్యూమరసం | 32 |
| 7. | దోమా కలాపం | 37 |
| 8. | రాసకీయ రహస్యం | 40 |
| 9. | నవ్వు కనబడుట లేదు | 44 |
| 10. | 'క్షోభ'నం (హాస్య'కథ'క్కళి) | 47 |
| 11. | 'పుత్రికా కామేష్ఠి' | 51 |
| 12. | రంభా స్వయంవరం | 54 |
| 13. | అసలు నరకం | 58 |
| 14. | సంఘీభావం | 62 |
| 15. | డబుల్ ట్రబుల్ | 65 |
| 16. | కేవలం స్వర్గీయ | 69 |

# తీగలాగే భార్య

అమ్మ బాబోయ్! అయ్య బాబోయ్! భార్య బాబోయ్! తీగలాగే భార్య చంపుకుతింటోంది.... 'కావవే వరద సంరక్షించు భద్రాత్మకా' అని ఆ మధ్య నా ఫ్రెండొకడు ఆరున్నొక్కరాగం ఆలపించాడు. 'ఏమిటిరా సంగతి ఏమిటిరా నీ గతి' అన్నాను. 'నా గుండె లబ్‌డబ్ అనికాదు, లబోదిబో అని కొట్టుకుంటున్నది' అని బావురుమన్నాడు. 'ఎవరి చెవుల్లో పువ్వులు పెడుతున్నావ్‌రా! నీ గుండె లబోదిబో అంటే నాకు వినిపించేదిగా!' అన్నాను. కాదు నా గుండెను సైలెంట్ మోడ్‌లో పెట్టాను. కనీసం వైబ్రేషన్‌లో కూడా పెట్టలేదు. అందుకే నీకు వినిపించలేదన్నాడు. 'నీది గుండా... సెల్‌ఫోనా... ఏడవకుండా విషయం చెప్పి ఏడువు' అన్నాను. 'తీగలాగే భార్య' అని మళ్ళీ నక్కినక్కి వక్కాణించేశాడు. తీగలాగే భార్య అయితే ఏడవడమెందుకురా పిచ్చి సన్నాసి! సంతోషించు నీ భార్య లతాంగి అన్నమాట. తీగ లాంటి శరీరం ఉన్న భార్య దొరకడం ఎంతటి అదృష్టం. నిరాశ్రయాం న శోభన్తే కవితా, వనితా, లతా అన్నార్రా! అందువల్ల ఆమెకు అండగా ఉండి ఆనందపడరా! అని 'ఖరీదైన' ఉచిత సలహా ఇచ్చాను. అయినా వాడి ఏడుపు తగ్గలేదు. ముదమన్నదే లేకుండా ఆముదం తాగినట్టు మొహం పెట్టాడు. అసలు

# అచ్చు వేసి చూడు

**‘ఇ**ల్లు కట్టి చూడు... పెళ్లిచేసి చూడు’ అన్న వేవో పేద్ద ఘనకార్యాలుగా తెలుగువాడు ఎప్పుడో డప్పువేశాడు. ఈ ప్రచారానికి ఇప్పుడు తుప్పు పట్టింది. ‘అచ్చువేసి చూడు’ అన్నది తాజా సవాల్. పుస్తకం రాసినవాడిని గ్రంథ రచయిత అంటారు. మరి అడ్డగోలు పనుల్ని చేసిన వాణ్ణి గ్రంథసాంగుడని ఎందుకు అంటారో **ఏ గ్రంథ రచయితా ఎందుకు రాయడు** ? పైగా ఆయనదో గ్రంథముందంటారు. నిజానికి పుస్తకమంటే మస్తకమే. పుస్తకమంటే హస్తభూషణం కూడా. ఎవడి పుస్తకమో మన చేతిలో ఉంటే అది హస్త భూషణమెలా అవుతుంది? అందువల్ల మన పుస్తకమే మన చేతిలో ఉండాలి. అందువల్ల అచ్చేసి దేశంమీదికి వదిలితే సరి! ఇక్కడ గిట్టని వాళ్లు ఆంబోతులన్న మాట వాడినా లెక్క పెట్టాల్సిన అవసరం లేదు. మేము కవి వృషభులమయ్యా అని బోరవిరుచుకు తిరగవచ్చు. పుస్తకమే అచ్చేస్తే ఎంత పేరు వస్తుందో! **ఎంత పెద్ద ఫోటో వస్తుందో** అనుభవైకవేద్యమే తప్ప ఒకరు చెప్పనవసరమే లేదు. పుస్తకంలోని ప్రతి పేజీలో పైనా కిందా కూడా తాటికాయంత అక్షరాల్లో పేరు వేసుకోవచ్చు. చివరి పేజీలోనే కాదు కవర్ పేజీలో కూడా కలర్ ఫోటో వేసుకోవచ్చు. పుస్తకం మార్కెట్లో రాకముందే కాబట్టి నవ్వు ముఖం ఉన్నా ఇబ్బంది లేదు. నా పుస్తకం ఎలా ఉంది అని అడిగితే నీ మొహంలా ఉందని ఎవరన్నా చెబితే సంతోషించవచ్చు. జిడ్డు మొహం అయితే సబ్బుతో కడుక్కుని

# దోమా కలాపం

'ఏదండి ముందుకు
పదండి తోసుకు
పనిబడదాం పద దోమలను
దొరకబుచ్చుకొని చంపేద్దాం' అంటూ ఎందుకయ్యా పరగడుపున లేచి 'సామూహిక దోమల హత్యాకాండ'కు బయలుదేరారు ? ఎందుకని మా ప్రాణాలు తోడిపారేస్తున్నారు ? మా 'దినం' కోసం ప్రత్యేకంగా ఒక దినం కూడా పెట్టుకున్నారు ? ఏం పాపం చేశామయ్యా మేం! మాటవరసకు పాపమే చేశామని ఒప్పుకొంటాం. కానీ మాకన్నా పాపాలు చేసిన 'ధనానుభావులు' ఎందరో ఉన్నారు. వారి సంగతేమిటి ? కోర్టులు 'విచారిస్తున్నాయి' తప్ప వాళ్లు విచారించడంలేదు. కేసుల ఊసులు వినిపిస్తున్నాయి తప్ప, శిక్షలు ఎప్పుడో తెలీదు. విచారణలు పూర్తయ్యేటప్పటికి ఏండ్లూ పూండ్లూ పడుతున్నాయి. ఇదే న్యాయం మాకూ కావాలి.

దోమలం అంటే ఒక రకమైన సంగీత విద్వాంసులం! ఒకానొక నృత్య విశేష దర్శకులం. అనవసరంగా మా జోలికొచ్చి కళల మీద ఎందుకు కత్తి కడతారు ? మా మీద కూడా కేసులు పెట్టి విచారణ జరిపి ఫలానా దోమ ఫలానా తప్పుచేసింది కాబట్టి ఫలానా శిక్ష వేస్తున్నాం అని చెప్పండి. అవసరమైతే 'దోమ నేర శిక్షాస్మృతి' అంటూ

# 'పుత్రికా కామేష్ఠి'

'పుత్రుడు పుట్టేంతవరకు ఫుల్‌స్టాప్ లేదంటూ తొమ్మిది మంది, పదిమంది అమ్మాయిల్ని కన్నవాళ్లను చూశాను. కానీ నువ్వేంటి మరీ విడ్డూరంగా మాట్లాడుతున్నావ్. ఆడపిల్ల పుట్టేదాకా ఆపేది లేదంటూ తొమ్మిదిమంది అబ్బాయిల్ని కన్నావు. ఏంటయ్యా ఈ విపరీతం' అని గడ్డం నిమురుకుంటూ స్వామీజీ అడిగాడు సుబ్బారావుని. ఎలాగైనా స్వామీజీ అనుగ్రహంతో పూజలు, పునస్కారాలు చేసి అయినా 'పుత్రికా పిత'ని అనిపించుకోవాలన్నది సుబ్బారావు సతీసమేతమైన ఉబలాటం! స్వామీజీ కాళ్లు పట్టుకుని ఎంతకీ వదలడం లేదు. స్వామి బుర్ర వెలగక తప్పలేదు. పైగా సుబ్బారావుకు అక్షరాలా, అంకెలారా 72 సంవత్సరాలు. సంతానానికి అనువయిన వయస్సు కూడా కాదని చెప్పినా వినడు. తన వయస్సులో 7, 2 కలిపితే 9 అని, అది లక్కీ నెంబర్ అని సన్నిహితుల దగ్గర వాదిస్తున్నాడు. 'పుడితే పుట్టాలి ఆడపిల్ల, కొడితే కొట్టాలి సిక్సర్' అంటూ వరసగా ముగ్గుర్ని పెళ్లి కూడా చేసుకున్నాడు. దైవానుగ్రహం సరిగా లేక మొదటి ఇద్దరు భార్యలు ఆడపిల్ల తల్లి అనిపించుకోకుండానే గతించారు. ఇప్పుడు మూడో భార్యతో కలిసి పుత్రికా సంతానం కోసం ఎక్కని కొండ లేదు... మొక్కని దేవుడు లేడు. ఇంతలో స్వామీజీ గురించి తెలిసింది. అంతే ఆయన్ను ఆశ్రయించారు.

పుత్రకామేష్ఠిలాగా పుత్రికా కామేష్ఠి జరిపించి అయినా తననొక ఆడపిల్ల కన్నతండ్రిని చెయ్యమని మనసా, వాచా, కర్మణా సుబ్బారావు స్వామీజీని ప్రార్థించాడు. సుబ్బారావు సంగతి ఏమయినా, గాలిలో

## డబుల్ ట్రబుల్

'ముగ్గు వేశాను' పూజ చేయాలి... తొందరగా రండి. మీ ఇంట్లో అన్నింటికన్నా విలువయినవి పట్టుకురండి. ముగ్గులో పెట్టండి అవి డబుల్ అవుతాయి. ఇదిగో కుబేరుడి బొమ్మ పెట్టాను. అదిగో లక్ష్మి దేవి బొమ్మ పెట్టాను. ఈ 'బొమ్మల సాక్షి' అని డబుల్ బాబా కేకేస్తున్నాడు. భూదేవి అంతపీట, ఆకాశమంత పందిరి వెయ్యకపోతేనేం... బయటికి కనిపించకపోతేనేం ఎంత హడావుడి! ఎంత ఉత్కంఠ! సాక్షాత్తు లక్ష్మీదేవి వచ్చినా ఇంత హడావుడి ఉండదు. 'ఏమ్మా! కొద్దిసేపు నాకు కాస్తపని ఉంది. గదిలో ఉంటాను. విలువయిన వస్తువులు పెట్టండి.. నేను వచ్చేస్తాను. క్షణాల్లో లక్ష్మి సాక్షాత్కారం... మంచి తరుణం మించిన దొరకదు' అని ఊరించి, ఊరించి ఇల్లాల్ని ముగ్గు ముందు కూర్చోబెట్టాడు. విలువైనవి తీసుకురండి.. తీసుకురండి.. అని శ్రీవారికి హుకుం జారీచేసింది. అంతే... ఆయన ఇంట్లో ఎక్కడెక్కడో పెట్టి చూసి నోట్ల కట్టలు తెచ్చిపెట్టాడు. అది చూసి ఆమెకు మండింది. డబ్బంటే పడిచస్తారు. మీ అమ్మ సంగతి కూడా ఇంతేగా! పనికిమాలిన డబ్బు వల్ల మనుషుల పరువు పోతుంది. వెంటనే ఈ నోట్ల కట్టల్ని మర్యాదగా తీసుకు వెళ్లండి' అనేసింది. దాంతో ఆయన లెక్కపెట్టిన నోట్లకట్టలన్నీ తెచ్చి పెట్టిన ఆయన అట్లాగే వెనక్కి తీసుకువెళ్లాడు. అమ్మగారు మళ్లీ కేకలు వేశారు 'తొందరగా తీసుకురండి' అని, అయ్యగారు ఇంకా

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Tigalage+Bharya

* * *